- బాన్సువాడకు పోటెత్తిన ప్రజలు
- జై కేసీఆర్.. జై పీఎస్ఆర్ నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణం
- గులాబీమయమైన బాన్సువాడ
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్



బాన్సువాడ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహిని



వేదికపై డ్యాన్స్ చేస్తున్న స్పీకర్ పోచారం

## బాన్సువాడలో..
# ప్రభంజనం

**బాన్సువాడ** పట్టణానికి జనం పోటెత్తింది. సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చారు. కండువాలు వేసుకొని, పార్టీ జెండా పట్టుకొని గులాబీ దండు మొత్తం కదిలింది. దీంతో బాన్సువాడ పట్టణం గులాబీమయమైంది. జననేత, సీఎం కేసీఆర్‌ను చూసేందుకు నియోజకవర్గానికి చెందిన ప్రజలు స్వచ్ఛందంగా సభలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపు చప్పట్ల వర్షం కురిసింది. జై కేసీఆర్... జై పీఎస్ఆర్ అంటూ సభా ప్రాంగణమంతా మార్మోగింది. లక్ష్మీపుత్రుడైన పోచారం శ్రీనివాసరెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ పిలుపునివ్వగా.. జనమంతా చేతులెత్తి మద్దతు పలికారు.

- నమస్తే తెలంగాణ యంత్రాంగం



సీఎం కేసీఆర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న స్పీకర్ పోచారం, చిత్రంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి



యువకుల కేరింతలు



కేసీఆర్‌తో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



పాట పాడుతున్న మధుప్రియ




బాన్సువాడ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, వేదికపై స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం కుటుంబసభ్యులు తదితరులు



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్




జుక్కల్‌లో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, వేదికపై ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఎంపీ బీబీపాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావు తదితరులు

ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

## జుక్కల్‌లో..
# గులాబీవనం

**జుక్కల్ చౌరస్తాలో** సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. నియోజకవర్గంలోని అన్నిమండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. అభిమాన నేతను చూసేందుకు జనం పొలం గట్ల వెంట నడుస్తూ వచ్చారు. ఎటుచూసినా జనంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలు మార్మోగాయి. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా విన్నారు. సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను వివరించే సమయంలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. హన్మంత్‌షిండేను ఎమ్మెల్యేగా గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చేతులెత్తి మద్దతు పలికారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గులాబీ జెండాలు, కండువాలతో తరలిరావడంతో సభా ప్రాంగణం మొత్తం గులాబీమయమైంది.

- నమస్తే తెలంగాణ యంత్రాంగం

- భారీగా తరలివచ్చిన జనం
- సీఎం కేసీఆర్ ప్రసంగానికి చప్పట్ల మోత
- ఔర్ ఏక్ దక్కా.. హ్యాట్రిక్ పక్కా..
- జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు





ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే షిండే



జన నేత కోసం.. పొలం గట్ల వెంట నడుచుకుంటూ వస్తున్న జనం



సారును ఫోట్వ తియ్యాలె.. సీఎం కేసీఆర్‌ను సెల్‌ఫోన్ల ద్వారా ఫొటో తీస్తున్న ప్రజలు



జుక్కల్ సభకు హాజరైన జనం